క్లుప్తంగా

నేడు ఇఫ్తార్ విందు

పులివెందుల టౌన్ : రంజాన్ పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వీజే ఫంక్షన్ హాలులో శుక్రవారం సాయంత్రం వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. పట్టణంలోని మసీదు ముతావల్లిలు, ఉల్మాలు, ముస్లిం సోదరులందరూ ఇఫ్తార్ విందుకు తప్పకుండా హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజ్, మైనార్టీ నాయకులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

వీరపునాయునిపల్లె : స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు తిరుమల్‌రెడ్డి తల్లి బుధవారం రాత్రి మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి గురువారం ఆమెకు నివాళులర్పిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, మొయిళ్లచెరువు సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ రాఘవయాదవ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

గురుకులంలో ప్రవేశానికి ఆహ్వానం

తొండూరు : స్థానిక డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల, ఇంటర్ సీట్ల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తులశమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న తొండూరు పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఉదయం 5వ తరగతి ప్రవేశానికి.. మధ్యాహ్నం ఇంటర్ ప్రవేశానికి పరీక్షలు ఉంటాయన్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆధార్ కార్డు, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్నుతో గంట ముందుగానే హాజరు కావాలన్నారు.

రాజ్యాంగ విలువల పరిరక్షణకు పోరాడుదాం

వీరపునాయునిపల్లె : రాజ్యాంగ విలువల పరిరక్షణ, విభజన హామీలు, విశాఖ ఉక్కు, ప్రత్యేక హోదా సాధన కొరకు పోరాడుదామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంటి వేణుగోపాల్ అన్నారు. గురువారం వీరపునాయునిపల్లెలో నిర్వహించిన ప్రచార భేరి యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకొనేందుకు ప్రతి వ్యక్తి పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఐనుద్దీన్, సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాత, శిశు మరణాలు లేకుండా చూడాలి

తొండూరు : మాత శిశు మరణాలు, పోషకాహార లోపం లేకుండా ఉత్తమ సేవలు అందించాలని పీహెచ్‌సీ డాక్టర్ అరిపుల్లా తెలిపారు. గురువారం తొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా, పోలీసులు, ఈఓఆర్డీలకు ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండలంలోని గర్భిణులు, బాలింతలకు వందశాతం ఆరోగ్య పోషక సేవలు అందించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిర్దేశించిన లక్ష్యాలను అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సాధించాలన్నారు. అన్ని శాఖల రిపోర్ట్స్, నివేదికలను పరిశీలించి ఒకే విధంగా ఉండేలా సరి చూసుకున్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారిణి రమణమ్మ, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లయ్య, సూపర్‌వైజర్ శశికళ, ఆరోగ్య విస్తరణాధికారులు, కమ్యూనిటీ ఆరోగ్య అధికారిణులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంకాలమ్మ దేవత కల్యాణం

సింహాద్రిపురం : అంకాలమ్మగూడూరులో వెలసిన అంకాలమ్మ దేవత తిరునాల గురువారంతో ముగిసింది. గురువారం రాత్రి అంకాలమ్మ దేవత కల్యాణంను ఆలయ అర్చకులు అనిల్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం కత్తి (అమ్మవారు), గుర్రం (అయ్యవారు) కల్యాణం నిర్వహించారు. రాత్రి ఆలయం వద్ద ఆర్కెస్ట్రా కార్యక్రమం అందరిని అలరించింది.

పశువులకు సకాలంలో వైద్యం అందించాలి

ముద్దనూరు : పశువులకు యజమానులు సకాలంలో చికిత్స అందించాలని మండల పశువైద్యాధికారి శ్రీనివాస సూచించారు. గురువారం మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించి పశువులకు చికిత్స అందించినట్లు ఆయన తెలిపారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు

పులివెందుల రూరల్ : పట్టణంలోని స్థానిక అగ్నిమాపక శాఖ కార్యాలయంలో గురువారంతో అగ్నిమాపక శాఖ వారోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖ ఇన్‌చార్జి రామకృష్ణ విద్యార్థులకు అగ్నిమాపక శాఖలో ఉపయోగించే పరికరాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జరిగిన తర్వాత తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వేంపల్లె : అప్రమత్తత, అవగాహనవల్ల అగ్ని ప్రమాదాలు నివారించవచ్చునని వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా గురువారం స్థానిక అగ్నిమాపక కేంద్రంలో వివేకానంద ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అతివలకు అండగా.. ఉపాధి మెండుగా

రాష్ట్రంలో ప్రతి మహిళ ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే సంకల్పంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషికి మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదిత్యా బిర్లా గ్రూపు యాజమాన్యాన్ని ఒప్పించి పులివెందుల పట్టణంలో ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ పరిశ్రమ ఏర్పాటుకు ఆయన చర్యలు చేపట్టారు. కొద్ది నెలల్లోనే గార్మెంట్స్ నుంచి ఉత్పత్తులు ప్రారంభమయ్యేలా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి ప్రణాళిక రూపొందించారు.

- ముఖ్యమంత్రి శంకుస్థాపన చేసిన ఏడాదిలోనే ఊపందుకున్న ఆదిత్య బిర్లా గార్మెంట్స్ కార్యకలాపాలు
- సొంతూరులోనే మహిళలకు ఉపాధి అవకాశాలు
- కొనసాగుతున్న ఉద్యోగ ఎంపిక ప్రక్రియలు


సంక్రాంతి పండుగ ఉత్సవాలలో ఉద్యోగులు (ఫైల్‌ఫొటో)


వివిధ పనులు చేస్తున్న శిక్షణ పొందిన ఉద్యోగులు

పులివెందుల : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతులమీదుగా 2021 డిసెంబర్ 24న ఆదిత్యా బిర్లా గార్మెంట్ పరిశ్రమకు పులివెందులలో శిలాఫలకం వేశారు. దీనికి అనుగుణంగా పరిశ్రమ ఉత్పత్తి ప్రారంభించేందుకు కసరత్తు ప్రారంభించారు. సొంత భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉండటంతో పరిశ్రమ కార్యకలాపాలలో జాప్యం లేకుండా ఉండేందుకు ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి ఆదిత్యా బిర్లా గ్రూపు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి తాత్కాలికంగా ఏపీ కార్ల్‌లోని భవనాలను అద్దె ప్రాతిపదికన ఇప్పించేలా ఏపీ కార్ల్ అధికారులతో మాట్లాడారు. సీఎం శంకుస్థాపన చేసిన కొద్ది నెలల్లోనే ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ నుంచి ఉత్పత్తి ప్రారంభించేలా చేశారు.

- పులివెందులలో ఎంతోమంది మహిళలు బాగా చదువుకుని ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఇంటి వద్దనే ఉంటూ కుటుంబ బాధ్యతలు మోస్తున్నారు. కుటుంబ బాధ్యతలు విడిచిపెట్టి బయటకు వెళ్లలేని అక్కాచెల్లెమ్మలు ఎంతో మంది వారి ఆక్రందనలు చూసిన సీఎం వైఎస్ జగన్, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలు వారికోసం రూ.110 కోట్లతో ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ పరిశ్రమను ఏర్పాటు చేయించారు.
- ప్రస్తుతం ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ కార్యకలాపాలన్ని తాత్కాలింగా ఏపీ కార్ల్‌లోని నాలుగు విశాలమైన భవనాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుతం 250 మంది అక్కడే శిక్షణ తీసుకుని వివిధ వస్త్ర ఉత్పత్తులను ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు కొత్తగా ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఇక్కడే శిక్షణలు ఇస్తున్నారు.
- జాబ్ మేళకు ఎంపికైన మహిళలు గార్మెంట్స్‌కు రావడానికి ఇబ్బందులు లేకుండా ఎంపీ సూచనలతో ఓఎస్డీ ఏపీఎస్‌ఆర్టీసీ ఉన్నతాధికారులతో మాట్లాడి పరిశ్రమకు బస్సు సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం బండమీద కొత్తపల్లె నుంచి ఏపీ కార్ల్‌కు బస్సు సౌకర్యం ఏర్పాటు చేశారు. మరిన్ని రూట్లలో త్వరలో బస్సు సర్వీసులు నడిచేందుకు కృషి చేస్తున్నారు.

చురుగ్గా బిర్లా గార్మెంట్స్ భవన నిర్మాణ పనులు

పులివెందుల పట్టణంలోని జగనన్న హౌసింగ్ లేఅవుట్ వద్ద బిర్లా గార్మెంట్స్ పరిశ్రమ సొంత భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. నిర్మాణ పనులు సెప్టెంబర్ నాటికి పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో ఓఎస్డీ మాట్లాడారు.

ఉద్యోగ ఎంపికలు

నియోజకవర్గంలోని ప్రతి మండలంలోని మారుమూల పల్లెల నుంచి ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న మహిళలకు ఉద్యోగ మేళాకు తరలించేలా వెలుగు ఏపీ నీలకంఠారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. జాబ్ మేళాలకు పెద్ద ఎత్తున మహిళలు వచ్చేందుకు మహిళా సంఘాల ద్వారా గ్రామాల్లో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో ప్రస్తుతం జాబ్‌మేళాకు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు.

స్టైఫండ్ ఇచ్చి ప్రోత్సాహం కల్పిస్తూ..

గార్మెంట్స్‌కు ఎంపికైన వారికి శిక్షణ కాలంలో స్టైఫండ్ అందించడంతోపాటు ఈపీఎఫ్ సౌకర్యం, రాయితీపై భోజనం, టిఫెన్లను అందించనున్నారు. 5 ఏళ్లలోపు ఉన్న పిల్లల తల్లులు వారిని ఇంటి వద్ద ఒంటరిగా వదిలిపెట్టకుండా ఇక్కడికే తీసుకొచ్చే సౌలభ్యం కల్పించారు. వారి ఆలనాపాలనా చూసుకునేందుకు ఆయాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. పిల్లల కోసం అక్కడే టీచర్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది. స్పెషల్ డేస్‌లో పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహిస్తున్నారు.

- ప్రతి ఉద్యోగి మానసికంగా ఉల్లాంగా ఉండటానికి పనివేళల్లో యోగా వంటివి చేయిస్తూ వారి ఆరోగ్యానికి దోహదపడుతున్నారు. అలాగే ఆదిత్యా బిర్లా పరిశ్రమ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ద్వారా అనేక సేవా కార్యక్రమాలను పులివెందుల నియోజకవర్గం కేంద్రంగా నిర్వహిస్తున్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ ప్లాంట్స్, అలాగే పాఠశాలలు, కళాశాలల్లో లైబ్రరీ సెంటర్స్‌ను ఏర్పాటు చేశారు. అలాగే నియోజకవర్గంలో దాదాపు 70వేల కుటుంబాలకు సంబంధించి పాడి పశువులకు అవసరమయ్యే మందులు ఉచితంగా అందించేందుకు మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించారు. పాఠశాలలకు టేబుల్స్, చైర్స్, కంప్యూటర్లు ఇలా లక్షలాది రూపాయలు విలువ చేసే సామగ్రి అందించి ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. అలాగే మరికొద్ది రోజులలో కొన్ని గ్రామాలను దత్తత తీసుకుని వాటి రూపురేఖలు మార్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

చాలా ఆనందంగా ఉంది..

ఆదిత్యా బిర్లా గార్మెంట్స్‌లో ఉద్యోగం సాధించినందుకు చాలా ఆనందంగా ఉంది. సీఎం జగనన్న పులివెందులలో ఈ పరిశ్రమ ఏర్పాటు చేయించినందుకు ఎంతో రుణపడి ఉంటాం. రెండు నెలలు శిక్షణ పొంది ప్రస్తుతం అన్ని రకాల వస్త్ర డిజైన్లను స్టిచింగ్ చేస్తున్నా.. కంపెనీ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు.

– సుహాసిని (ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ ఉద్యోగిని), పులివెందుల

ఎంపికైన వారికి ఉజ్వల భవిష్యత్

ఆదిత్యా బిర్లా గార్మెంట్స్‌కు ఎంపికైన మహిళలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. వీరికి పీఎఫ్, ఆసుపత్రి, రవాణా సదుపాయాలు, ఉద్యోగంలో పదోన్నతులు ఉంటాయి. ఎంపికైన వారికి శిక్షణలోనే స్టైఫండ్ సౌకర్యం ఉంటుంది. దిగ్గజ కంపెనీలో ఉద్యోగం సాధించాలని కలలు కనేవారికి ఇదొక అద్భుత అవకాశం.

– దిలీప్, కిశోర్ (ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ కంపెనీ ప్రతినిధులు), పులివెందుల

నిరుద్యోగ మహిళలకు వరం

పులివెందుల ప్రాంతానికి ఆదిత్యా బిర్లా గార్మెంట్స్ పరిశ్రమ రావడం నిరుద్యోగ మహిళలకు ఒక వరం. సీఎం వైఎస్ జగన్ కార్పొరేట్ దిగ్గజ కంపెనీ అయిన ఆదిత్యా బిర్లా గ్రూపు యాజమాన్యంతో మాట్లాడి ఈ ప్రాంతానికి పరిశ్రమను తీసుకరావడంలో సీఎం చేసిన కృషి ఎనలేనిది. నిరుద్యోగ మహిళలు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతమైన జీవితానికి బాటలు వేసుకోవాలి.

– అనిల్‌కుమార్‌రెడ్డి (పాడా ఓఎస్డీ), పులివెందుల

అభివృద్ధి పనులపై సమీక్ష

పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా జరుగుతున్న అభివృద్ధి పనులపై గురువారం పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి ఆర్‌అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మున్సిపాలిటీలో జరుగుతున్న వాటర్ గ్రిడ్ పనులు ఎంతవరకు వచ్చాయని... వాటి పురోగతిపై సంబంధిత అధికారులతో చర్చించారు. పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే మార్కెట్ యార్డు నిర్మాణ పనులు, నగరవనం, గరండాల్ బ్రిడ్జి ఉలిమెల్ల చెరువు, ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులలో పురోగతి ఎంతవరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రజలకు ముందస్తు ఈద్ ముబారక్

కమలాపురం : పవిత్ర రంజాన్ మాసం పూర్తి కానున్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి, ఆర్‌డీఓ ధర్మ చంద్రారెడ్డి ముందస్తు ఈద్ ముబారక్ తెలియజేశారు. గురువారం స్థానిక దర్గా–ఏ–గఫారియాలో పీఠాధిపతి సోదరులు, వైఎస్సార్ సీపీ యువనాయకులు ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వారు హాజరయ్యారు. పీఠాధిపతి సజ్జాద్–ఏ–నషీన్ ఫైజుల్ గఫార్ షా ఖాద్రి, ఆయన సోదరులు ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్, ఆర్‌డీఓలను శాలువతో సత్కరించి రంజాన్ ప్రత్యేకతను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజుల పాటు కఠోర ఉపావాసాలు పాటించిన తర్వాత ముస్లిం సోదరులు ఈద్ చేసుకోవడం సంతోష కరమన్నారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. 103 ఏళ్ల పవిత్రత కలిగిన ఈ దర్గాలో ప్రతి ఏటా ఇఫ్తార్ విందుకు తాను హాజరు కావడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానన్నారు. ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లె మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ తెల్లవారు జామున సూర్యాస్తమయం వరకు ముస్లిం సోదరులు పాటించే ఉపవాసాలు చాలా పవిత్రం అన్నారు. ముస్లిం సోదరులందరికి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్‌డీఓ ధర్మ చంద్రారెడ్డి ముస్లిం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉద్యాన సలహాదారుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, జిల్లా నాయకులు అఫ్జల్ ఖాన్, సుభాన్‌బాషా, నిత్యానందరెడ్డి, స్థానిక నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్, ఆర్‌డీఓ

రసవత్తరంగా బండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న వైఎస్ మధురెడ్డి, తదితరులు

సింహాద్రిపురం : మండలంలోని అంకాలమ్మగూడూరులో అంకాలమ్మ తిరునాల చివరి వారం ముగింపు సందర్భంగా గురువారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసి బండలాగుడు పోటీలను వైఎస్సార్‌సీపీ నేత వైఎస్ మధురెడ్డి ప్రారంభించారు. పోటీలకు 16 జతల ఎద్దులు పాల్గొన్నాయి. మొదటి బహుమతి కింద రూ.30వేల నగదును చల్లా మహేశ్వరరెడ్డి ప్రదానం చేయగా, రెండవ బహుమతి రూ.25వేలను కోనా నరసింహారెడ్డి, కె.వంశీధర్‌రెడ్డి, సుబ్బారెడ్డిలు, మూడవ బహుమతి రూ.20వేలను సుధాకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డిలు, నాల్గవ బహుమతి రూ.15వేలను కొమ్మా శివశంకర్‌రెడ్డి, దిద్దేకుంట శివప్రసాద్‌రెడ్డి, 5వ బహుమతి రూ.10వేలను కొమ్మా శివమోహన్‌రెడ్డి.. ఇలా పదవ బహుమతి వరకు నగదు బహుమతులను దాతలు ప్రదానం చేశారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్టీసీ సంస్థ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమాల్లో మండల ఉపాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ అశోక్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు మహేశ్వరరెడ్డి,

సీఎం ఆశయాలకనుగుణంగా పనిచేయాలి

వేంపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో పులివెందుల ఆర్డీఓ వెంకటేశులు సమక్షంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో హౌసింగ్‌పై రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ జగనన్న గృహ నిర్మాణాల పురోగతిపై సంబంధిత అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. లబ్ధిదారులకు అవసరమైన సిమెంటు, ఇసుక, స్టీల్ అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే ఎంపీడీఓ కార్యాలయం వద్ద అత్యాధునిక హంగులతో నూతనంగా నిర్మిస్తున్న సభా భవన నిర్మాణ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, మండల స్పెషలాఫీసర్ రవీంద్రనాథరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, హౌసింగ్ ఏఈ సుక్రమారెడ్డి, పంచాయతీ ఈఓ రవిశంకర్‌రెడ్డి, ఏపీఎం బాలస్వామి, ఏపీఓ చంద్రశేఖర్, ఎంపీటీసీలు, కో ఆప్షన్ అస్సానయ్య, వార్డు సభ్యులు, సచివాలయ ఉద్యోగులు, వీఆర్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి

‘గడప గడప’ కు సంక్షేమ పథకాలు

ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

కమలాపురం : గడప గడపకు సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని దేవరాజుపల్లె సచివాలయ పరిధిలోని దేవరాజుపల్లె, బాలిరెడ్డిపల్లె, బాలిరెడ్డిపల్లె దళితవాడలో ఎంపీటీసీ చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, వారికి జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్నే మీ ఇంటి ముందుకు పంపించారని, మీకేమైన సమస్యలు ఉంటే తెలపండి అని ఎమ్మెల్యే ప్రజలను అడిగారు. అధిక శాతం మంది ప్రజలు మాకు అన్ని పథకాలు వస్తున్నాయని సంతోషం వెలిబుచ్చారు. కొందరు మాత్రం పింఛన్, మరుగు దొడ్లు, కరెంట్ స్తంభాలు కావాలని అడిగారు. మరి కొందరు సీఎం రిలీఫ్ ఫండ్ రాలేదని, వచ్చేలా చూడాలని ఎమ్మెల్యేకి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు, కుల మతాలకు అతీతతంగా అర్హతే ప్రామాణికంగా జగనన్న గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఇలాంటి సుపరిపాలన అందిస్తున్న సీఎం జగనన్నను మనం తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.


దేవరాజుపల్లెలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కార్యక్రమంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, ఎంపీడీఓ చలపతి, ఎంఈఓ జాఫర్ సాదిక్, సీఐ సత్యబాబు, ఎస్ఐ చిన్నపెద్దయ్య, పీఆర్, హౌసింగ్ ఏఈలు సుధాకర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు రజనీకాంత్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, కొండారెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, మోనార్క్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ముద్దనూరు : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తెలిపారు. గురువారం ముద్దనూరులోని జెండామాను వీధి, పాతవీధి, యానాది కాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. జెండామాను వీధిలో మురుగునీరు ప్రవాహం సక్రమంగా లేదని దుర్వాసన వస్తోందని సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. పలువురు ఇంటి పట్టాలు మంజూరుచేయించాలని, సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. సమస్యలన్నింటినీ పరిష్కరాస్తామని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక కొత్త కొట్టాల వీధిలో సుమారు రూ.15లక్షల వ్యయంతో చేపడుతున్న సిమెంటు రోడ్డు నిర్మాణానికి మాజీ ఎంపీపీ మునిరాజారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కళావతి, ఇంద్రాణి, పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సుమంత్, పార్టీ నాయకులు బడుగు నరసింహులు, గుర్రప్ప, నవజ్యోత్‌రెడ్డి, కుమారస్వామి, పుల్లయ్య యాదవ్, అగుడూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.


ముద్దనూరులో మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సంక్షేమ పథకాలతో ఆర్థికాభివృద్ధి


ప్రజలకు బ్రోచర్‌ను అందిస్తున్న మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి

వేముల : ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరూ ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన వేముల ఎస్సీ కాలనీలో మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్న మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళుతూ ప్రభుత్వ పథకాల లబ్ధిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటనారాయణ, డీసీసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, సర్పంచ్ రామాంజనమ్మ, మాజీ ఎంపీటీసీ రాధాకృష్ణయ్య, రాఘవరెడ్డి, చలపతి, రామసుబ్బారెడ్డి, మదార్స్ వల్లి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

పులివెందుల టౌన్ : 22వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాలలో జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి ఆధ్వర్యంలో గురువారం మా నమ్మకం నువ్వే జగన్ – జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కౌన్సిలర్ లక్ష్మీభార్గవి సచివాలయ కన్వీనర్లు, గృహసారథులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధి గురించి అడిగి తెలుసుకున్నారు. శ్రీరామసుబ్బయ్య, రమేష్, ఖాదర్‌వలి, చలపతి పాల్గొన్నారు.

వల్లూరు : మండలంలోని పలు గ్రామాలలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం గురువారం ఘనంగా సాగింది. దుగ్గాయపల్లె, వెంకటాపురం వీవర్స్ కాలనీల్లో వైఎస్ఆర్ సీపీ నేత అబ్బిరెడ్డి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో, పెద్దపుత్తలో పార్టీ నేత రాజోలు వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వ పని తీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ నేతలు లేబాక మునీంద్రారెడ్డి, పుత్తా నారాయణరెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

వేంపల్లె : మండలంలోని అలిరెడ్డిపల్లె గ్రామంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని సింగిల్ విండో సొసైటీ మాజీ అధ్యక్షుడు వి.చంద్రశేఖరరెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాను గురించి అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి, మాజీ సర్పంచ్ నాగరాజు, నాగసుబ్బారెడ్డి, ఎంపీటీసీ ప్రదీప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ ధనుంజయరెడ్డి పాల్గొన్నారు.